గ్రహస్థితి:

మేషంతో శుక్రుడు, కన్యతో రాహువు, తులతో సూర్యుడు, వృశ్చికంతో బుధుడు, ధనుస్సుతో శుక్ర, ఉక్ర, శనులు, మీనంతో కేతువు, తన్రుడు మేష, వృష, భ,మిథున,కర్కాటకాలతో.

* * * *

బంగారం భర 23, 24 తేదీలలో అగ్ని భయం.

వెండి అగమవృద్ధి, మూడు తరాలు 24 న తేదీ అనంతర వెండి వెలగా పెరుగుతుంది.

మేషం: [అశ్విని, భరణి, కృత్తిక 1 న పా.]

ఈ వారం అధికంగా పెద్ద మార్పులు మన జరుగుతుంది. అనుకోకుండా పెద్ద మొత్తంగా డబ్బు చేతికి వస్తే అవకాశాలు పుష్కలం. దాని వెంట పెద్ద మొత్తంలో ఖర్చులున్న వస్తే పడుతుంది. ఒక ముఖ్యవిషయం విమిటంటే విరోధాలు పెంచుకోవద్దు. కోర్టు కచేరీలకు పోవద్దు. న్యాయాధి, క్షణాన్ని నమ్మి మీరు ధర్మ మార్గాన నడవరిస్తే మనశ్శాంతి లభిస్తుంది. పెద్ద హోదాలలో ఉన్న వారి స్నేహ లభిస్తుంది. సంఘ వాతావరణం మంచి పనులమీద ప్రయాణాలు చేస్తారు. శుభ కార్యాలు జరిపిస్తారు. 23, 24 తేదీలలో బంధు సమాగమం, మన్ను శాంతి కాలం.

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం ప్రతి పని పారంభంలో ఆటంకాలు ఎంగా, కొంత దూరం సాగిన తరువాత ప్రతికూలంగా పరిణమిస్తుంది. డబ్బు విషయంలో చిక్కు ఎక్కువగా కనబడుతుంది. స్త్రీమూలకమైన, కేసు మంటి వాటివల్ల దూరమవుతుంది. ఇరవైల మధ్యలోనే శోకం కలిగించుకొని పోయం చేస్తారు. వారం ప్రారంభంలో ఒక మూల ప్రయాణం చేస్తారు. కాని, ఏ పని కోసం ప్రయాణం చేశారో ఆ పని పూర్తిగా నెరవేరదు. ఆరోగ్యం సరిగా ఉండదు. వృత్తి రీత్యా కొంత ప్రోత్సాహం కనబడుతుంది. 25, 26 తేదీలలో మాట వలుకుబడితో విజయం, వాద వివాదాలలో అనుకూలత.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ విషయంలో ఈ వారం ఎక్కువ అనుకూలంగా ఉంటుంది. గౌరవ మర్యాదలకు కూడా ఈ వారం బాగుంటుంది. మీకు ఇష్టవలసిన డబ్బు విషయంలో శాంతి తోలుకుంటి పోయిన మీకు చిక్కు పెట్టువారు ఇప్పుడు సొమ్ముగా మీకు చిక్కు

ముద్రాసు—ఓడియన్‌లో

రోజూ సా. 5 గం.లు, రా. 9-15 గం.లకు ఇంకా అదిపారాలు, శుక్రవారాల్లో ఉ. 10 గం. కి ఈ వారం అద్భుతమైన ఉత్తమమైన చిత్రం

పెసిలో వి. డి మిట్టెల్ నిర్మాణం

ది టెన్ కమాండ్ మెంట్స్

హెరమౌంట్ చిత్రం

పిక్చర్స్ అండ్ టెక్నికలరులో

టిక్కెట్లు రు. 3.15; 2.62; 1.81 & 1.07 న.పై. మొదటి 3 తరగతులకు ఉ. 9-30 నుంచి రా. 8 గం. వరకు ముందుగా టిక్కెట్లు కొనుక్కోవచ్చును.



మూల వ్యాధులకు.

ప్రతి దోట దొరుకును

GIFT

that lasts..

శాశ్వతంగా ఉండే బహుమతులు

గ్యారంటీ వజ్రములు

బంగారు వగలు

వాచీలు, గోద గడియారాలు

వెండి వస్తువులు

ప్రతి కొనుగోలుకు గ్యారంటీ యివ్వబడును.

Surajmals

PIONEERS OF INDIA'S DIAMOND TRADE AND FINE GOLD JEWELLERY

313, ఎస్ వి వీధి, మద్రాసు

Grams: MORALITY

Phone: 2250



తారాబలం-చంద్రబలం

(1958 డిసెంబర్ 21 న తేదీ ఆదివారంనుంచి డిసెంబర్ 27 న తేదీ శనివారంవరకు)

కర్కాటకం: [పునర్వసు 4 న పాదం. పుష్యమి, ఆశ్లేష.]

ఆర్థికంగా పెద్ద బాధ్యతలు పైబడుతుంది. శక్తికి మించిన ఖర్చులను పైన వేసుకోవలసి వస్తుంది. పొదుపుగా కాలం గడుపుతూ, చిక్కులను ఎదుర్కోకుండా తప్పించుకొని తిరుగుదామని ప్రయత్నించేసే స్వభావంగల మీరు ఇప్పుడు తప్పని సరిగా సాహసం అవలంబించి గొప్ప, కొద్ది లేదాను లక్ష్యం చేయకుండా ఎంత వారినైనా ఎదుర్కొని వ్యవహరించడం జరుగుతుంది. దీనివల్ల ఈ వారం మీ హోదా, గౌరవం పెరుగుతుంది. మీ బుద్ధి శాత సత్యంతో, మాట నేర్పుతో ఇతరులను నవ్వించి, మీరు నవ్వగలుగుతారు. కార్యసాధన చేసుకోవగలుగుతారు. ఉద్యోగంలో అనుకూలత కనబడుతుంది. 21, 22 తేదీలలో శత్రు విజయం, స్వల్ప అనారోగ్యం.

సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 న పా.]

ఇది గొప్ప యోగకాలం. మిమ్మల్నిమ మాచి అందరూ భయపడుతారు, గౌరవిస్తారు. మీరు హోదాకు తోటు లేకుండా, కట్టు చెడకుండా నలుగురినూ ప్రేమించి సహాయం చేస్తారు. ఇటువంటి అనుభవాలు ఈ వారం అనేకం తటస్థపడుతుంది. కోర్టు వ్యవహారాలలో గెలుస్తారు. బుద్ధి మరుకుదనం పాగుంటుంది. వ్యవహార మార్గాలలో డబ్బు, విలువగల అస్తి వేతికి వస్తవి. పిల్లల శుభ కార్యాలు శ్రమ లేకుండా ఒక నిర్ణయానికి వస్తవి. వృత్తిలో కొందరు చిక్కులు కలిగించ బూనికి ప్రయత్నిస్తారు. కాని, మీరు లొంగడం జరగదు. 25, 26 తేదీలలో దేహ పీడ, త్రిప్పట, పుణ్య కార్యాలు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఆలోచించుకుని, చిక్కులు ఎక్కువ. అలుసే పీటిని తోలేసిన ఆలమంకొని పైకి పెట్టునరిగా ఏ ఇబ్బందీ ఎరుగని పారిపోతి నటిస్తూ వ్యవహారం సాగిస్తారు. అందు మిత్రులతో విరోధాలు వస్తవి. మీ ప్రతిపక్షంవారు ఎంత కరుకుగా వుంటారో మీరు అంత సొమ్ముగా ఉంటారు. ఈ గుణం వల్లనే మీరు ఎదుటి వారిని మీ చేతిలోకి లాక్కొనగలుగుతారు. కుటుంబంలో చిక్కుగా వుంటుంది. మనస్సుకు చికాకు ఎక్కువ. ఎంత అగ్గి చుక్కోందా మనకొన్నా ఇర్పులు పెరిగిపోతూ వుంటవి. వృత్తి, వ్యాపారాలలో విరుద్ధాపారంగా ఉంటుంది. 24, 25 తేదీలలో విలువగల శాస్త్రాలు,వాహనాలు కొనటం, సంఘంలో గౌరవ మర్యాదలు.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

పరిస్థితులలో ఉండవలసిన మనస్సుకు అనుకూలమా ఏదో ఒక చికాకు మన్నూ వే వుంటుంది. ఎప్పటికప్పుడు ఈ చికాకులను ఎంతో ప్రయత్నం మీద మనస్సులో అణచుకొంటూ ఉండటం, తిరిగి కొత్తదాన్ని ఎదుర్కొంటూ ఉండటం జరుగుతుంది. కోర్టు, కచేరీ వ్యవహారాలలో విజయం కనబడుతుంది. ఆరోగ్యం గత వారం కన్నా ఈ వారం తృప్తికరంగా ఉంటుంది. వారం మొదటి సగంలో ప్రతికూల ప్రదేశాలలో తిరగటం వలన విస్తుంది. ఉపకారం చేయబోయి ఉపద్రవాలు తెచ్చుకొంటారు. వృత్తిలో ఈ వారం కొంత ప్రోత్సాహకరంగా ఉంటుంది. 21, 22 తేదీలలో వృత్తి సంబంధంతో త్రిప్పట, కొద్ది అనారోగ్యం.

వృశ్చికం: [విశాఖ 4 న పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

శాశ్వత కార్య కలాపాలలో ఈ వారం బాగా అనుకూలంగా వుంటుంది. పీ పనికి పూనుకొన్నా తగినంత మనుష్య సహాయం దొరుకుతుంది. దానికి తగినట్టు మాట మలుకులతో కార్య సాధ్యం చేసుకొంటారు. స్వజనంలో కొందరు అకారణంగానే మీ కార్యక్రమాలకు విఘ్నాలు కలిగిస్తూ ఉంటారు. అయితే మీ రాశికి సొమ్యగ్రహబలం అనుకూలంగా ఉండటంవల్ల ఎన్ని రెట్లు చికాకులు కలిగించినా మీరు ఏమీ కలించకుండా మీ దారిన ముందుకు పోగలుగుతారు. యోగ్యతతో సాధు సజ్జన సాంగత్యం అభిస్తుంది. వృత్తిలో గౌరవం పెరుగుతుంది. 25, 26 తేదీలలో ప్రయాణాలు, ధన లాభం.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం కన్ను విషయంలో చాలా విధాల ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రయత్నంగా వృత్తిలో శాశ్వతమైన మార్పులు వస్తవి. గౌరవం పెరుగుతుంది. ఈ వారం వంబంధంలో చిన్న చిన్న ప్రయాణాలు చెయ్యటం కూడా జరుగుతుంది. అయితే సుఖం తక్కువ. ఈ వారం బుద్ధి బహు మరుకుగా పనిచేస్తుంది. కోర్టు కచేరీ వ్యవహారాలలో ప్రాణ లేకుండా ఎదుటి వారిని లొంగదీసుకొనగలుగుతారు. అందు మిత్రుల అనుమాత భాగా వుంటుంది. స్థిరాస్తి యంత్రాలు మొదలయినవి వృద్ధి చేసుకోవటంకు వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం గౌరవం, హోదా వస్తవి. 25, 26, 27 తేదీలలో అనారోగ్యం మొదలయిన చిక్కులు, త్రిప్పట.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

గౌరవ మర్యాదలు బాగానే వున్నా డబ్బు విషయంలో ఈ వారం చిక్కుగా వుంటుంది. రాబడిని మించిన ఖర్చులు వచ్చి పడుతవి. అంతే గాకుండా రాబడిని గురించి జాగ్రత్త పడటానికి ఈ వారం అవకాశం కనబడదు. వీలో ఒత్తిడి పనులు వచ్చి పడుతవి. వ్యాపార, వృత్తి విషయాలలో దూరబందువు అప్పుడు పెద్దమంచి మార్పు శాంతిని గూర్చే వార్తలు వింటారు. శుభ కార్య విషయాలలో కూడా ఈ వారం అనుకూలత మూర్తీభవించి కోర్టు వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. వృత్తి ఉద్యోగాలలో ప్రయాణాలు కొంత ఆటంకాలు కలిగిస్తుంది. 22, 23 తేదీలలో విలువగల కానుకలు, వస్త్ర ప్రాప్తి కొనటం, పోటీ పందెములలోనూ పాటలో గెలుపు.

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

గత వారం కన్నా ఈ వారం ఇంకా ఎక్కువ ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రయత్నానికి తగిన విజయం కనబడుతుంది. అధికార హోదాలలో ఉండేవారికంటి అనుకరమైన మర్యాదలు కనబడుతుంది. డబ్బు రాబడి గత నాలు గైదు వారాలలో కన్నా ఈ వారం ఇంకా ఎక్కువ తృప్తికరంగా ఉంటుంది. యుక్తి, చాతుర్యంతో పెద్ద వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వారం చివర రోజులలో వాహనాలవల్ల, ఆయుధాలవల్ల దేహ ఉపద్రవాలు పిర్పడే మూవన ఉన్నవి. కాబట్టి జాగ్రత్తగా ఉండండి. ఈ విషయంలో పనే వారం కూడా జాగ్రత్తగా ఉండాలి. శుభ కార్యాల పట్ల ధర్మం అనుకూలత కనబడుతుంది. 21, 22 తేదీలలో విలువగల కానుకలు, వస్త్ర ప్రాప్తి కొనటం, పోటీ పందెములలోనూ పాటలో గెలుపు.

మీనం: [పూర్వ భాద్ర 4 న పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

ఈ వారం ప్రయోజనకూలత కాగుంది. చేతికి అలోచనలు కార్యరూపం పొందడానికి తగినట్లుగా మనుష్య సహాయం అన్ని అనుకూలమే. మీరు క్రమ పడకుండా మీ కార్యక్రమాలకు ఇతర మీ కొని అన్ని అనుకరించిపెట్టే మనుష్యులు దొరుకుతారు. వాహనాలు, ఇళ్లు, భూములు మొదలయిన వాటిమీద ఈ వారం ఎక్కువగా డబ్బు ఖర్చు చేస్తారు. మీరు ఈ వారం ప్రయాణాలను తగ్గించుకొనటం మంచిది. వివాహాది శుభ కార్యాలకు సంబంధించిన ప్రయత్నాలు తృప్తికరంగా ఒక నిర్ణయానికి వస్తవి. వృత్తిలో గౌరవ, అదాయాలలో పాటు శ్రమ ఎక్కువ అవుతుంది. 23, 24 తేదీలలో పిల్లల మూలంగా ఆశాంతి, తోజన, నిద్రాలోపం.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి, 147/11 ఉ, బాలాజీ నగర్, మద్రాసు-14.

రూపవాణి

ఫిల్ములపై వినోదపు పన్ను

రాష్ట్ర పునర్విభజన ఫలితంగా పలిలరంగంలో పరిస్థితిలో మార్పు ఏదీ వుండబోదనే అనేకులు భావించినప్పటికీ కొందరు మాత్రం పరిస్థితి కొంతవరకు చక్కబడవచ్చునని, సినిమా థియేటర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి మారవచ్చునని తలపోశారు.

పలిలం నిర్మాతలు థియేటర్ల యజమానులు కూడా మన్నుల తగ్గింపు ద్వారా ప్రభుత్వం నుంచి కొంత సహాయం లభించగలదని ఆశించారు. కాని గత రెండు సంవత్సరాల అనుభవం ఈ ఆశను వివలం చేసింది.

ఈ ఆశను వివలం చేసిన మొదటి రాష్ట్రం ఉత్తర ప్రదేశ్. ఈ రాష్ట్ర ప్రభుత్వం థియేటర్ల ప్రవేశ రుసుముపై 50 నుంచి 70 నంతులవరకు విధించిన మన్నును హెచ్చించింది. తక్కువ తరగతులకు కూడా మన్నునుంచి ఈ మినహాయింపు జరగలేదు.

అన్ని రాష్ట్రాలలోనూ ఒకే పద్ధతి వుండాలనే అభిప్రాయంతో బొంబాయి, మద్రాసు వంటి—అని చలనచిత్ర పరిశ్రమకు కేంద్రాలైన వున్న పరిస్థితిలో కూడా ఆ యా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా మిగిలిపోవన్ను విషయంలో దాక్షిణ్యభావం పనిచేయలేదు.

ముద్రాసులో గత మార్చి బడ్జెట్టు పరంగా వినోదపు పన్ను మాటికి 20,25, 33 1/3 నంతులనుంచి 25,33 1/3, 40 నంతులకు హెచ్చించబడింది. ఈ హెచ్చింపు టూరింగ్‌సినిమాలకు, టెనిఫిట్ ప్రదర్శనాలకు కూడా వర్తించగలదని ఉత్తరువు చేయబడింది.

బొంబాయిలో ప్రభుత్వం ఇంతకుముందే హెచ్చించబడివున్న వినోదపు పన్నుపై అదనంగా మాటికి 12½ నంతులు హెచ్చించింది. ఇదే విధంగా సెంట్రల్ పర్యాయాలలో కూడా వినోదపు పన్ను కొన్ని ప్రాంతాలలో మాటికి మూడు నంతుల హెచ్చించబడింది.

ఇటీవల అన్ని రాష్ట్రాలలోను ఒకే పద్ధతి అనుసరించాలన్న సూత్రాన్ని ప్రవేశపెట్టనది మైసూరు ప్రభుత్వం. మైసూరులో వినోదపు పన్ను బిల్లును విధాన సభ ఆమోదించింది. ఇది త్వరలోనే అమలు జరగవచ్చు.

రాష్ట్ర పునర్విభజనకు కిమ్మట స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించడంలో అగ్రస్థానం వహించే రాష్ట్రమని పేరుపొందిన మైసూరు ప్రభుత్వం అనుసరించిన తిరోగామి పద్ధతి ఖండనీయమే.

ఈ పన్ను వెళ్లించే శక్తి వున్నదో, లేదో గమనించకుండానే అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు పన్నుల భారం పెంచుతూ గాని కొన్నమరుకొంత తగ్గిస్తూ గాని వస్తున్నాయి. 22, 23 తేదీలలో విలువగల కానుకలు, వస్త్ర ప్రాప్తి కొనటం, పోటీ పందెములలోనూ పాటలో గెలుపు.

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

గత వారం కన్నా ఈ వారం ఇంకా ఎక్కువ ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రయత్నానికి తగిన విజయం కనబడుతుంది. అధికార హోదాలలో ఉండేవారికంటి అనుకరమైన మర్యాదలు కనబడుతుంది. డబ్బు రాబడి గత నాలు గైదు వారాలలో కన్నా ఈ వారం ఇంకా ఎక్కువ తృప్తికరంగా ఉంటుంది. యుక్తి, చాతుర్యంతో పెద్ద వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వారం చివర రోజులలో వాహనాలవల్ల, ఆయుధాలవల్ల దేహ ఉపద్రవాలు పిర్పడే మూవన ఉన్నవి. కాబట్టి జాగ్రత్తగా ఉండండి. ఈ విషయంలో పనే వారం కూడా జాగ్రత్తగా ఉండాలి. శుభ కార్యాల పట్ల ధర్మం అనుకూలత కనబడుతుంది. 21, 22 తేదీలలో విలువగల కానుకలు, వస్త్ర ప్రాప్తి కొనటం, పోటీ పందెములలోనూ పాటలో గెలుపు.

చిత్రజగతి

విజయా ప్రొడక్షన్స్‌వారి "అప్పుచేసి పప్పుకూడు" చిత్రం విడుదలకు సిద్ధంగా వుంది. శ్రీ ఎన్. టి. రామారావు, జగ్గయ్య, రేలంగి, ఎస్. వి. రంగారావు మున్నగువారు నటించిన ఈ చిత్రానికి శ్రీ ప్రసాద్ దర్శకుడు.

* * * *

మద్రాసు రాయల్ స్టుడియోస్‌వారు "దేవసుందరి" తెలుగు చిత్రాన్ని విడుదలకు సిద్ధం చేసుకున్నారు.

ఈ చిత్రంలో శ్రీమతి జానకి, అమ్మాజీ, కాంతారావు, రాజనాల మున్నగువారు నటించారు. శ్రీ హెచ్. వి. బాబు దర్శకుడు.

* * * *

నిజాం పిక్చర్స్‌వారు "సతి తులసి" చిత్ర నిర్మాణం కొనసాగిస్తున్నారు.

"ఇండోనీసియన్‌లు నా హృదయాన్ని చూరగొన్నారు"

ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రకటన

జకార్తా, డిసెంబర్ 18—ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఇండోనీషియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్నో శ్రీ దీక్షకు జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, ఇటీవల సంవత్సరాలలో తమ ఉభయదేశాల స్నేహసంబంధం తృప్తికరమైన సంగతిని ఉగ్గడించారు.

సభకు హాజరైన సుమారు 50 వేల మంది ఇండోనీషియన్‌లు ఈ వేడుకను విన్నప్పుడు చెమ్మగిల్లిన కళ్లతో హర్షధ్వానాలు చేశారు.

ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రెసిడెంట్ సుకర్నో ఆసియా దేశాలు తమ సమైక్య భావాన్ని పెంపొందించుకొని కాపాడుకోవలసిన అగత్యాన్ని గురించి స్పష్టంగా చెప్తూ ఆసియా ప్రజల మధ్య విభేదాలు తొలగుకునేందుకు జరిగే ప్రయత్నాలన్నింటికి మనస్కరంగా ఎదుర్కొని భగ్నం గావించి వేయాలని హెచ్చరిక చేశారు.

ప్రెసిడెంట్ సుకర్నో,ఇండోనీషియన్ ప్రజలు తమ పట్ల అపార గౌరవాదరాలను ప్రదర్శించినందుకు ఆనందంతుప్పిరిగొనగా డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ పిర్కొలు వలలో ఇలా పేర్కొన్నారు:

"నే దీక్షకు వచ్చాను. సమక్షం చూశాను. నేను విజయుడనై వెళ్లాను.ఇండోనీషియన్‌లు నాపట్ల చూపగొన్నారు. స్నేహపాత్రముల్లైన ఈ మధుర స్మృతులను నా వెంట గొనిపోతున్నాను. ఇప్పటి మధుర జ్ఞాపకాలను నే చెప్పటికీ మరువజాలను.

"ప్రెసిడెంట్ సుకర్నో నాపట్ల ఒక ప్రభుత్వాధిపతి మరొక ప్రభుత్వాధిపట్ల ప్రదర్శించే గౌరవ భావాలను ప్రదర్శించడమే కాక, నన్ను ప్రేమాభిమానాలతో తన సొదరునివలె ఆదరించారు. ఇది అప్పించకంటె అమూల్యమైన విషయం. ఆయన ప్రేమాభిమానాలు నా హృదయ వంతంపై అప్పుడే పోయాయి.

"ఇండోనీషియా ప్రజలు తమ ఆకుంఠిత దీక్షతో దైర్య సాహసాలతో విజ్ఞాన పూర్వకమైన డాక్టర్ సుకర్నో మార్గ దర్శకత్వంక్రింద స్వతంత్ర క్లిష్ట పరిస్థితులను సులభంగా గడచి కష్టాక్కి శాంతి సౌభాగ్యాలను పొందగలరని నేను గాఢంగా విశ్వసిస్తున్నాను."

మ్యూజిక్ అకాడెమీ సదస్సు

ముద్రాసు, డిసెంబర్ 19— శేఖర గజేంద్రుడు డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారి అధ్యక్షతన జరుగనున్న మ్యూజిక్ అకాడెమీ సదస్సులో ఈ సంవత్సరం అకాడెమీ వార్షిక సభకు అధ్యక్షుడైన విద్వాన్ శ్రీ జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం గారికి "సంగీత కళానిధి" బిరుదు ఇవ్వబడుతుంది. ఇదికాక, మ్యూజిక్ అకాడెమీలో చిరకాల సంబంధం కలిగివుండి గానకళకు విశేష సేవ చేసిన ప్రొఫెసర్ విప్పి అప్పారావు, విద్వాన్ ఎన్నవదం వెంకట్రామయ్యర్, విద్వాన్ తంజావూర్ ఎన్. రామదాసరావు, విద్వాన్ తిన్నియం వెంకట్రామయ్యర్‌గార్లకు కూడా సదస్సు సందర్భంలో సన్మానాలు జరుగగలవు.

అకాడెమీ కాన్వరెన్సు సందర్భంగా ఉదయం పూట జరిగే పండిత సమావేశాలలో దాక్షిణాత్య విద్వాంసులే కాక,ఇతర రాష్ట్రాల గాయక ప్రవీణులు, విజేతలనుంచి వచ్చిన కొందరు ప్రముఖులు కూడా పాల్గొనగలరు. మూడవ రాగాలు, రాగ అక్షరాలను గురించి చర్చలు, తీర్మానాలు జరుగుతవి.

బోసు కుమార్తె

ఇండియా సందర్శనానికి కుతూహలం

జూరిక్, డిసెంబర్ 19—శ్రీ సుభాష్ చంద్రబోసు కుమార్తె అనితాబోసు అప్పుడప్పుడు ఇండియాను చూచి వెళ్లాలని అనుకుంటున్నట్టు జూరిక్‌లో ఇండియా ప్రభుత్వానికి తెలుసునని,అంతకుమించి ఇండియాలో శాశ్వతంగా వుండిపోవడానికి ఆమె ఇష్టపడికి కాదలచిన సంగతి ప్రభుత్వానికి తెలియదని, ఆమె ఎప్పుడు ఇండియా రాదలనుకుంటే అప్పుడు ఆమెకు కాన్సులేట్ ప్రయాణపు పత్రాలు ఇవ్వగలమని ప్రభుత్వం తెలియజేసిందని వేదు లోకనళలో ఒక ప్రత్యేక ప్రధాని వెల్రా జవాబు చెప్పారు.

మిస్ బోసుకు అర్థికంగా ఏమైనా సహాయం చేస్తున్నారా అన్న ప్రశ్నకు ప్రధాని నెహ్రూ జవాబు చెబుతూ, అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆమె పేర ఒక నిధిని స్థాపించింది, ఆ నిధికి నెలకు 500 రూపాయల చొప్పున పన్నీ అప్పుడప్పుడు ఆమెకు పంపించబడుతున్నదని ప్రధాని నెహ్రూ అన్నారు.

కలుపో, డిసెంబర్ 18—కాశ్మీర్ సమస్య గురించి ఇండియాకు ఒత్తిడి వుంచడానికి పిలుగా కాల్పనీటి వివాద పరిష్కారాన్ని పాకిస్తాన్ తోసిపుచ్చుతున్నదని యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ పత్రిక "అల్‌గిన్" ప్రకటించింది.

ఒత్తిడివల్ల లాభంలేదని, కాలనీటి వివాదం పరిష్కారం కాగానే దానంతటదే పెద్దదైన కాశ్మీర్ సమస్య దానంతటదే పరిష్కార మౌతుందని ప్రజల తీర్పునకు

తిరుపతిలో జరిగిన శ్రీ వేంకటేశ్వర నాట్యకళాపరిషత్ నాటకపోటీలలో 'జీవనయాత్ర' నాటిక ప్రదర్శించి ప్రథమ బహుమతి పొందిన ఇండియన్ నేషనల్ థియేటర్ (బాపట్ల) సభ్యులు. పై నాటికలో 'శాంత' పాత్ర ధరించిన శ్రీమతి డి. కోమలికి ఉత్తమ నటిగా బహుమతి యియ్యబడింది

చిన్నకథ

ఆదర్శం-ఆచరణ

"నిన్న సాయంకాలం కామకృష్ణ మందిరంలో జరిగిన సభలో విజయానందస్వామి ఇచ్చిన ఉపన్యాసం తాలూకు స్క్రిప్ట్ ఇదిగో! దీనికి ప్రూఫ్ తయారు చేస్తేనేగాని నువ్వు ఇంటికి వెళ్లడానికి వీల్లేదు. ఎంతో లేదులే! అరుగంటలకల్లా అయిపోతవ్వు" ప్రెస్ యజమాని బయటకు పోతూ కంపోజిటరు మార్యారావుకు ఇచ్చిన ఆర్డరు అది.

సరేనని ఆ బాగితాలు పుచ్చుకొన్నాడు మార్యారావు. ఉపన్యాసాన్ని ఒకసారి నెమ్మదిగా కింద దాకా చదివాడు. అందులో చివరి పేరా అతన్ని అమితంగా ఆకర్షించింది.

"పరుల సొమ్ము పాముపంటిది. విషపంటి ప్రతికూలపరిస్థితులలోనైనా మానవుడు అన్యాయమైన సొమ్ముకు అర్రులు చాచకూడదు. ధర్మ నిర్వర్తనలో స్వార్థానికి స్థానం ఇవ్వరాదు. ప్రాపంచికమైన ఆకర్షణలకు లోబడటానికి కారణం స్వార్థం ఒక్కటే! ఈ సత్యాన్ని తెలిసి మెలిగిన వాడే ధన్యుడు!"

మార్యారావు పని త్వరగా పూర్తిచేసి ప్రెస్‌కు తాళం పెట్టి బయటపడ్డాడు. అప్పుడప్పుడే ఆరుగంటలు కావస్తోంది. కనుచీకటి పడుతోంది.

తోడ్డుమీద పోతున్న మార్యారావు మనస్సులో ఇంకా స్వామివారి వాక్కులే మెదిలాయి. "అవును! ఆయన చెప్పినది అక్షరాలా నిజం! ఈ రోజుల్లో ఏ చిన్న పని జరిగినా ఏ మోసం జరిగినా దానికి తప్పకుండా స్వార్థమే కారణం." ఆలోచించిన కొద్దీ, ఆతనికి స్వామివారి వాక్కుల్లోని సత్యం మరీ కొట్టొచ్చినట్టు కనపడింది.

ఇవన్నీ వెల సాయంకాలం. చలిగాలి విపరీతంగా విస్తోంది. మార్యారావు తురుకుగా అడుగులు వేస్తున్నాడు. ఆతని ఇల్లు ఎక్కడో పూరి చివర, రెండు మైళ్ల దూరంలో వుంది. కాలువగట్టు వమ్మటన్న వుంత వెంటపోతే ఒక అరమైలు పైన దూరం తగ్గుతుంది. కాని ఆతను ఆ దారిన వెళ్లడానికి ఎందుచేతో ఇష్టపడడు. పండగిమండలో నడిబజారు వీధిలో, రెండు పైపులా వున్న కొట్లను దాటిన పోయే జనాన్ని చూస్తూ ఇంటికి వెళ్లటం ఆతనికి అలవాటు.

చలిగాలి మరీ ఎక్కువైంది. కారు మబ్బులు కమ్ముకొన్నాయి అకస్మాత్తుగా. వాతావరణంలోని ఈ విపరీతమైన మార్పులు విసుక్కున్నాడు మార్యారావు. అప్పుడే వాన ప్రారంభమైంది. చిన్న చిన్న చినుకులు పడటం మొదలు పెట్టాయి. మార్యారావు ఒక బరువైన విట్టూర్పు విడిచి చురుకుగా అడుగులు వెయ్యడం సాగించాడు. పర్వు ఉధృతం పెరిగింది. అడ్డదారిన పోతే ఇల్లు త్వరగా చేరవచ్చునని విశ్వసించుకొని బజారు వీధినుండి పక్కకు తిరిగి కాలవగట్టున కురుకుగా పడక సాగించాడు మార్యారావు.

వాన వివరీతంగా పెద్దదైంది. మార్యారావు బట్టలు పూర్తిగా తడిసి పోయాయి. చలిగాలి ఆతని ఎముకల్ని కొరికి వేస్తూంది. అంత పెద్ద వానలో తడుస్తూన్న, ఆతనికి దగ్గరవున్న ఏ ఇంట్లోనైనా వర్షం తగ్గేదాకా ఆగాలని అనిపించ లేదు. అవాహలో ఆతడు యాంత్రికంగా ఇంటివైపు పరుగులెడుతున్నాడు.

పరుగు పెడుతున్న మార్యారావు ఒక్కసారి ఆగి పోయాడు. ఆతని కాలికి ఏదో మెత్త గా తగిలింది. ఆ స్పర్శతో ఆతడు ఈ ప్రపంచంలో పడి, వంగి తనకాలికి తగిలిన వస్తువును పరీక్షగా చూశాడు. అప్పుడే మెరిసిన ఒక మెరుపు వెలుగులో ఆతని కాలికింద ఒకమనిపర్సు కనబడింది మార్యారావుకు.

తియ్యడమా చూడడమా అని ఒక క్షణం తటపటాయించాడు. అటు ఇటు ఎవరైనా వస్తూన్నారేమోనని పరీక్షగా చూశి లేదని ధృవ పర్చుకొని ఆ పర్సుని తొందరగా జేబులో పెట్టుకొన్నాడు మార్యారావు! స్ట్రీటులైటు కింద కూడా జేబులోని పర్సుని తీసి ఎంతవుందో చూశాడు. ఇరవై ఏడు రూపాయలకైన కొంత విత్తిన వుంది.

ఎంత అదృష్టం! నెలాఖరున పాతిక రూపాయలు! ఈ డబ్బుతో ఎన్ని సమస్యలు తీరతాయి—వంటపాపకు పాలడబ్బా నిన్నటితోనే అయిపోయింది—ఇంటి యజమానికి రెండునెలల బట్టీ అద్దె బాకీ— కిరాణాయం దగ్గర కిరాణా కొట్లో బాకీ పాపం పెరిగినట్లు పెరిగిపోతోంది. ఈబాధలనుండి కొంతకాలం పోతే కొంతైనా విముక్తుణ్ణి చెయ్యగలుగుతుంది ఈ అనుకోకుండా వచ్చిన అదృష్టం!

కాని మరుక్షణంలో మార్యారావుకి స్వామి వారి మాటలు, బాటిని గురించిన తన ఆలోచనలు గుర్తుకొచ్చాయి. "పరులసొమ్ము పాముపంటిది. ఎటువంటి ప్రతికూలతలోనూ మానవుడు అన్యాయమైన సొమ్ముకు అర్రులు చాచకూడదు." క్షణంక్రితం వరకు ఈ మాటల్లోని సత్యాన్ని అలోచిస్తూ తన్మయమవుతూన్న మార్యారావుకి ఇప్పుడు ఆ అలోచనే ఒక తేడు మాత్రగా తోచింది. అదర్శాలు, ఆచరణలు, వున్నట్టు లగడతల్లోనే అనిపించి ఒక క్షణం ఉక్కిరి బిక్కిరి అయ్యాడు.

ఈ కష్టం తోలోనే ఆ డబ్బు అతనికి ఎంతో అవసరం—అవును! డబ్బు నిమైనా వెయ్యగలదు. మందులేక మంచానపడి మూల్గుతున్న తన తల్లి బాగుచేస్తుంది. పాలుపోక ఏడ్చేపాపను తోగొట్టగలుగుతుంది. తోలూ పొడ్డున్నే వచ్చి బకాయపడ్డ కిరాయికోసం వాపా మాటలు ఆపే ఇంటి యజమాని నోరు మూయిస్తుంది. అనవ